


# తరంగాలూ అంతరంగాలూ

మునిగొండ వీరభద్రయ్య

'డాక్టర్! ఈ బాడీ ఎంతో ఫ్రెష్‌గా వుందే! హాస్పిటల్‌నుంచి వచ్చిన శవాల్ని డిసెక్ట్ చెయ్యడానికసలు ఉత్సాహమే రాదు. ఇటువంటి శవాలు ఓ నాలుగు వచ్చినా మెడిసిన్‌కి ఫస్ట్‌క్లాసులో పాసు కామూ!' అంటున్నది హరిప్రియ ఎనాటమీ లెక్చరర్‌తో!

'ఈ శవం సెంట్రల్‌జైలు నుంచి వచ్చింది హరిప్రియా! అందుకనే ఈ బాడీ ఇంత ఆరోగ్యంగా వుంది' అన్నాడు ఎనాటమీ లెక్చరర్.

'పాపం ఇంత ఆరోగ్యకరమైన శరీర ముండి కూడా ఎందుకు చచ్చి పోయాడో' హరిప్రియ ఆపరేటన్ని సరిచేసికుంటూ అన్నది. అంతలో అప్పుడే వచ్చిన సహ విద్యార్థి వరప్రసాద్ ఆ శవాన్ని ఆశ్చర్యంగా చూస్తూ నిలబడడం చూచి హరిప్రియ—

'ఏం ప్రసాద్! ఏం చూస్తున్నావు? నువ్వూ నాలాగే ఇంత ఆరోగ్యమైన శరీరం ప్రాణాలెలా వదిలిందని, చూస్తున్నావా?'

'లేదు హరీ! ఈ శరీరం ఎవరిదో నీకింకా జ్ఞాపకం రాలేదా?' దగ్గరికి వస్తూ అన్నాడతను.

హరిప్రియ ఆ శవాన్ని పరీక్షగా చూసింది! వెంట్రుకలు లేని ఆ శవం తల మీద వెంట్రుకల్ని ఊహించుకొన్నది. ఆ శరీరంమీద దుస్తుల్ని ఊహించుకొంది. వెంటనే ఆమెకొక్కక్షణం గుండె ఆగి పోయింది...

అతను?

'ఏకాకిని?

* * *

'ఆవేళ హరిప్రియా వరప్రసాదూ గదిలో మంచి హార్ట్‌ట్రబుల్స్‌ని గురించి చర్చించుతూ ఇంటిముందరి కాంపౌండ్‌లోకి వచ్చి లాన్‌లో కూర్చున్నారు.

'ఏమో ప్రసాద్! ఆలోచిస్తుంటే నాకీ శరీరశాస్త్రంమీద నమ్మకం పోతోంది. హృదయం సరిగావుండే హృద్రోగం పాలయిన వాళ్లుకూడా వున్నారు!'

'అంతమాత్రంలో శరీరశాస్త్రం అవిశ్వసనీయంకాదు హరీ! మానసిక ఆరోగ్యం శరీర ఆరోగ్యాన్ని కాపాడుతుందన్న విషయాన్నికూడా ఎవరూ కాదనలేరు.'

అంతలో కాంపౌండ్‌లోకి ఓ ఇద్దరు యువకులు ఒకరి వెనుకన ఒకరు పరుగెత్తుకుంటూ వచ్చారు. ముందువచ్చిన యువకుణ్ణి వెనుకవచ్చిన యువకుడు పట్టుకొని వంచి అతనివీపుమీద గట్టిగా నాల్గు ప్రహారాలు వేశాడు.

వరప్రసాద్ గబగబా లేచి వాళ్లిద్దర్నీ విడిపించాడు. దెబ్బలుతిన్న యువకుడు లేచి తిట్టుకొంటూ బైటకు వెళ్లిపోయాడు.

'ఏమిటోయ్! ఎంత కోపమైతేమాత్రం పశువుల్లాగా కొట్టుకోవడమేమిటి?' మిగిలి వున్నవాణ్ణి అడిగాడు ప్రసాద్.

'మీదాకా వస్తేనే కాని తెలియదు సార్!' అంటూ ఆ వ్యక్తి సమీపంలో హరిప్రియ వుండడం గమనించి మాట్లాడ్డం ఆపేశాడు.

'ఏం జరిగిందసలు?' హరిప్రియే ప్రశ్నించింది.

'మీవంటి మర్యాదస్తులు వినకూడని కథలే అమ్మా!' అతని కంఠంలోంచి దుఃఖం తొంగి చూస్తోంది.

అంతలో హరిప్రియ తండ్రి డాక్టర్ రమణారావుగారు కారులోంచి దిగి వాళ్లవైపే రావడంతో ఆ వ్యక్తి వెళ్లిపోయాడు.

'అల్లుడు ఉత్తరం వ్రాశాడు హరీ' అంటూ ఆయన ఓ కవర్ని కూతురి చేతిలోవుంచి వరప్రసాద్‌ని పలుకరించి లోపలికి వెళ్లిపోయాడు.

'ఒక్క నిముషం ప్రసాద్! ఈ వుత్తరం చదివి మాట్లాడ్తాను' అంటూ కవర్ని చించి చదవటం మొదలెట్టింది హరిప్రియ. ఆమె మొహం గంభీరంగా మారిపోయింది. ఆమె కళ్లు ఆ ఉత్తరంలోని అక్షరాల్ని గుచ్చి గుచ్చి చదువుతున్నవి. ఉత్తరం చదవడం అయిపోగానే ఆమె కళ్లెత్తింది. వరప్రసాద్ ఆమెనే విచిత్రంగా చూస్తున్నాడు.

'ఏమిటి ప్రసాద్! చూస్తున్నావు?'

'నువ్వు ఇండియాలోనే వున్నావా? లేక మీవారితో పాటు అమెరికాకే వెళ్లిపోయావా?' అని!

'నిజమే ప్రసాద్! ఆయన వుత్తరం చదువుతున్నప్పుడు అక్కడే వున్నాననిపించింది.'

'ఏమని వ్రాశాడేమిటి మీ శ్రీవారు?' కుతూహలంగా అడిగాడు వరప్రసాద్.

'అక్కడ స్త్రీ పురుషులు ఎంతో స్వేచ్ఛగా తిరుగుతారనీ, స్త్రీ పురుష సంబంధాల్లో మనకు విధించినన్ని నియమ నిబంధనల్ని ఆ సమాజం విధించలేదనీ అందుకనే ఆ సమాజం సుఖ పడ్తోందనీ, వ్రాశాడాయన.' గంభీరంగా అన్నదామె.

'ఐతే మీ ఆయనా ఆ స్వేచ్ఛలో పడిపోయాడని విచారిస్తున్నావా హరీ,' నవ్వుతూ అడిగాడు వరప్రసాద్.

సమాధానం చెప్పకుండా హరిప్రియ ఆకాశాన్ని చూస్తూ వుండి పోయింది. సూర్యుడప్పుడే అస్తమిస్తున్నాడు. మబ్బుల తునకల మీది ఎర్రరంగు హత్య చేయబడ్డ ఆకాశం శవంలోంచి చించిన మాంస ఖండాల్లా మారిపోయినవి.

పక్షులన్నీ స్వేచ్ఛావిహారాన్ని ముగించుకొని రొద చేస్తూ గూళ్లకి చేరుతున్నవి.

'నేను వెళ్తాను హరీ!' అంటూ లేచాడు వరప్రసాద్.

'అలాగే ప్రసాద్!'

వరప్రసాద్ వెళ్లిపోయాడు. హరిప్రియ ఆకాశాన్ని చూస్తూ ఊహాలోకాల్లో అమెరికాకి వెళ్లిపోయింది......

నిజంగా అమెరికాలో అలాంటి జీవితం వుందా? నిజమే కావచ్చును. అలాంటి జీవితంలో తప్పేముంది? స్వేచ్ఛా ప్రణయంలో ఒకవేళ ఏదైనావుంటే అది సుఖమే! తనభర్త అమెరికాలో ఎందరెందరు ఆడపిల్లలతో తిరుగుతున్నాడో...!

ఈర్ష్యతో హరిప్రియ కదిలిపోయింది. తానెంత దురదృష్టవంతురాలో!

చీకటి పడింది. చలిగాలి మొదలయింది. ఇంతలో హరిప్రియ తండ్రివచ్చి 'ఒక్కర్తివే చీకట్లో కూర్చున్నావేమమ్మా!' అనడంతో హరిప్రియ లేచి ఇంట్లోకివెళ్లింది.

హరిప్రియ భోజనంచేసి లైట్లార్పి బెడ్‌మీద పడుకొంది. ఆమెకి ఆ సాయంకాలం దృశ్యం జ్ఞాపకం వచ్చింది. ఆ యువకుండెందుకతణ్ని కొట్టాడు? తను కారణమడిగితే— అది మీ లాంటి మర్యాదస్తులు వినగూడని కథలే అమ్మా— అని ఎందుకు చెప్పాడతను? పేదవాడి జేబుకి ధనం దూరమయినట్లుగా ఆరాత్రి హరిప్రియకంటికి నిద్ర దూరమయింది.

మర్యాదస్తులు అనబడే తమ వర్గంలో మాత్రం వినగూడని కథలెన్ని జరగడం లేదు! ఈ వినకూడని కథలే ప్రపంచంలో ఎక్కువగా జరుగుతూ వినదగిన కథలే తక్కువగా జరుగుతవేమో? అందుకే అన్ని భాషల్లోని కాల్పనిక సాహిత్యాల్లోనూ మర్యాద తప్పిన పాత్రలే నాయకత్వం వహిస్తున్నవేమో?

తన భర్త ఆ గంధర్వ లోకంలో ఒక్క వైరాగ్యంతో వుంటాడని తానెలా నమ్మగలదు?

హరిప్రియకి అసూయతో తల బద్దలౌతోంది. క్రమంగా తెల్లవారుఝామున హరిప్రియ నిద్రలోకి జారింది.

ఇది జరిగిన కొన్నాళ్లకి హరిప్రియా వరప్రసాదూ కలిసి కారులో ఊరవతలికి షికారుకెళ్లారు. ఒక చెరువుకట్టదగ్గర దిగి వాళ్లిద్దరూ చెరువుగట్టుమీద కూర్చున్నారు. దూరంగా దిగువన గొర్రెల కాపరి ఒకడు గొర్రెల్ని అదిలిస్తున్నాడు. పడమట సూర్యుడు మండుతున్న ఇనుపగోళంగా మారి చల్లారిన చెరువులోని నీళ్లని వేడి చేయడానికేమో నన్నట్లుగా నీళ్లల్లోపడి పోతున్నాడు!

'హరీ!' వరప్రసాద్ మెల్లిగా పిల్చాడు. హరిప్రియ మౌనంగా ఎగిరిపోతున్న పక్షుల్ని చూస్తోంది. చలిగాలి వీస్తోంది.

వరప్రసాద్ చేయి హరిప్రియ ఒళ్లో వాలింది. అతని స్పర్శ ఆమెకి అలవాటే అయినా ఈసారి ఎందుకో అతని స్పర్శ ఆమెని కదిలించివేసింది. ఆ స్పర్శను భావాన్ని గమనించనేలేదన్నట్లుగా హరి

ప్రియ నిగ్రహంతో అన్నది.

'ఈ చెరువులో లేస్తున్న చిరు తరంగాల్ని చూడు ప్రసాద్! మెల్లిగా వీచినగాలి ఒకేఒక్క తరంగాన్ని సృష్టిస్తుంది. కాని ఆ ఒక్క తరంగమే అనేక తరంగాల సృష్టికి కారణమై చెరువులోని నిశ్చలత్వాన్ని హరించి పారేస్తుంది.' గంభీరంగా అన్నది హరిప్రియ

'నిజమే! కాని ఆ తరంగాలు లేకుండా వుండే నిశ్చలజలంతో ఈ చెరువుకి శోభ వస్తుందంటావా హరీ!'

'ఈ నాలుగు కట్టల్నీ తెంపి అవతల్కి పడనంతకాలమూ ఈ చిన్ని అలలవల్ల శోభ కల్గుతుంది ప్రసాద్!'

'కాని ఒక్కొక్కప్పుడు ఈ చెరువులోని నీరు బైటకు పోవడమే మంచిదేమో హరీ! అలాంటి వీలే లేకపోతే గట్లు తెగి ఈ చెరువే మిగల్దేమో!' అన్నాడు వరప్రసాద్.

హరిప్రియ మౌనంగా చెరువువైపుకి చూస్తోంది. నీళ్లల్లో నీటిపాములు ఈదుతూ అస్తమయ సూర్యుని కిరణాల వెల్తుర్లో సుందరంగా వెలిగిపోతున్నవి.

'ఆ నీటి పాముల్ని చూశావు ప్రసాద్!'

'ఏముంది హరి వాటిల్లో.'

'ఇవే నీటిపాములకి విషముంటే మన మింత సౌందర్యదృష్టితో వాటిని చూడ గలమా?—అని ఆలోచిస్తున్నాను ప్రసాద్!'

'దానికీ దీనికీ పోల్తేమిటి హరిప్రియా!'

'శత్రువుని కాటెయ్యాలని పాముకుండే మనస్తత్వమే మనిషికీ వున్నదేమో ప్రసాద్! స్త్రీ తన భర్తకి చుట్టూతా ఒక కోట కడ్తుంది. పురుషుడు తన భార్య చుట్టూతా అలాంటిదే ఒక కోట కడ్తాడు. వాటితో...' ఆమె ఆపైన చెప్పలేదు! ప్రసాద్ హరిప్రియకి ఇంకా దగ్గరైనాడు. ఆమె చేతుల్ని తన చేతుల్లో బిగించాడు! దాన్తో హరిప్రియ గభాల్న లేచి నిలబడి—

'ఇంక వెళ్దాం ప్రసాద్!' అంటూ కారు వైపుకి నడిచింది!

వరప్రసాద్ ఆశ్చర్యంతో లేచి ఆమెని అనుసరించాడు. కారుని నడుపుతూ హరి ప్రియ మనస్సులో అనుకొన్నది — చెరువు లోని నీళ్ళని చెరువులోనే వుంచేసిందేం తాను?! ప్రసాద్ స్పర్శలోని సుఖాన్ని అను భవించకుండా తానెందుకు గృహోన్ముఖి

# తరంగాలూ ...

మవుతోంది? పిరికితనమా? లేక హృద యంలోని పాపభీతి తననిలా తరిమివేస్తున్నదేమో? హృదయంలోని ఖాళీ స్థలం వైశాల్యం ఒక్క చదరపుటంగుళమైనా లేదే! ఆ చిన్న స్థలంలో ఈ పాప పుణ్యా లెక్కడ దాక్కుంటున్నవి? అవి వచ్చే జన్మకి కూడా వెన్నంటి వస్తవని ఈ మతాలు జనానికెందుకు అబద్ధాలు చెప్తున్నవి? సుఖాన్ని తిరస్కరింపజేసి ఈ మతాలు మానవుల జీవితాల్ని ఎందుకు దౌర్భాగ్య జీవితాలుగా మారుస్తున్నవి? ఇవేళ్టినుంచి తాను...'

'హరీ! కాచుకో!' అని ఇంతలో వర ప్రసాద్ బిగ్గరగా కేక వేశాడు. ఆలోచన్ల నుంచి ఈ లోకంలోకి వచ్చి హరిప్రియ బ్రేక్‌వేసి కారాపి క్రిందికి దిగింది. ఒక వ్యక్తి కారు కెదురుగా వచ్చాడు. క్షణంలో ప్రమాదం తప్పింది! అయినా ఆ వ్యక్తి మోకాలికి కారు ముందుభాగం తగిలి కొంచెం రక్తస్రావం అవుతున్నది. వరప్రసాద్ సాయంతో ఆ వ్యక్తిని లేవదీసింది హరి ప్రియ.


అతను?

'ఆనాడు తమ కాంపౌండ్‌లోకి పరుగెత్తు కుంటూవచ్చి మరో యువకుణ్ణి కొట్టిన వాడు!' హరిప్రియ అతణ్ణి తేరపార జూస్తూ—

'కారు క్రింద పడాలని ఎందుకోయ్ ప్రయత్నం చేశావ్?'

'నన్ను చావనీయకుండా ఎందుకమ్మా దయదల్చారు' జాలిగా అడిగాడా యువకుడు.

'కార్లో కూర్చుందాం పద' అంటూ అతణ్ణి వాళ్లిద్దరూ కార్లో కూర్చోబెట్టి ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తీసి అతని మోకాలికి కట్టు కట్టారు.




కట్టు కడ్తున్నప్పుడడిగాడు వరప్రసాద్.

'నీ పేరేమిటోయ్!'

'చంద్రయ్య బాబూ!'

'జీవితంమీద ఎందుకు నీకీ విరక్తి?'

'ఈ బండిని లాగడానికిప్పుడు రెండో ఎద్దు సాయం లేదు బాబూ' అతని కంఠంలో తీరని వ్యథ ధ్వనించింది.

'భార్య చచ్చిపోయిందా?'

'లేదండీ! అది చచ్చినా బాగుండేది! అది బ్రతికే నన్ను ప్రతిక్షణమూ చంపు తోంది.'

వరప్రసాద్ ఆపైన చంద్రయ్యని ఇంకేమీ అడగలేదు. కారు నడుపుతూ వెనక్కి తిరిగి అడిగింది హరిప్రియ.

'మీ ఇల్లెక్కడుంది చంద్రయ్యా!'

'మా బస్తీదాకా ఎందుకు లెండమ్మా! ఇక్కడే ఎక్కడైనా ఆపండి.' అన్నాడు చంద్రయ్య వినయంగా.

'అదేమిటోయ్! రేపు పొద్దున మళ్ళీ వచ్చి కట్టుకట్టొద్దూ? నువ్వు చూపిం చకపోతే మీ ఇల్లెలా తెలుస్తుంది!' అన్న దామె.

'ఎంతో దయుగలవాళ్లు తల్లీ మీరు!' గాద్గద్యంతో అన్నాడు చంద్రయ్య. అతను చూపించిన గుడిసెముందు కారాగింది. హరి ప్రియా వరప్రసాదూ అతణ్ణి చెరోవేపు పట్టుకొని గుడిసెలోపలి కుక్కి మంచంమీద పడుకోబెట్టారు.

'నీ భార్యని పిలువు చంద్రయ్యా! నీకెట్లా సేవ చేయాలో చెప్తాము.' అన్నది హరిప్రియ.

'నాకంత అదృష్టముండదులే అమ్మా' అన్నాడు చంద్రయ్య ఆ మాటలకి బాధగా.

హరిప్రియా వరప్రసాదూ ఇళ్లకు వెళ్ళి తిరిగి మర్నాడు వచ్చారు. అప్పుడు కూడా ఆ గుడిసెలో చంద్రయ్య తప్ప నెవ్వరూ లేరు. అతని జీవితంలోని అపశృతి కొంచెం కొంచెం అర్థమవుతోంది వాళ్లకి.

'చంద్రయ్యా! ఎలా వుంది నొప్పి.' హరిప్రియ అడిగింది.

'చాలా నొప్పిగా వుందమ్మా! రాత్రల్లా కాలు ఒకటే తీపు!'

అంతలో ఎవరో స్త్రీ లోపలికి వచ్చింది. ఆమె బహుశః చంద్రయ్య భార్య అయి వుంటుందనుకొన్నది హరిప్రియ. ఆమె నిజంగానే చంద్రయ్య భార్య! కాని

దు ఎవ్వరితోటీ మాట్లాడలేదు. చంద్రయ్య ఆమెని చూసికూడా చూడ నట్లు ప్రవర్తించాడు!

'రాత్రుల్లో నిద్ర లేదమ్మా! నిద్ర రావడానికేదైనా మందివ్వండి' అన్నాడు.

'అలాగే చంద్రయ్యా!' అంటూ కొందు మాత్రలిచ్చి హరిప్రియ వరప్రసాద్‌తో బైలుదేరింది.

ఆ మర్నాడు సాయంకాలం హరిప్రియా వరప్రసాదూ మళ్ళీ చంద్రయ్య గుడిసెకి వచ్చారు. నిజానికి హరిప్రియకి అతనికి ఏరకంగానూ స్నేహం లేకపోయినా ప్రతి మనిషికీ అవతలి మనిషి జీవిత రహస్యాలు తెలుసుకోవాలని వుండే ప్రబలమైన కోరికే ఆమెలోనూ వుండడంచేతా, చంద్రయ్య జీవితంలోని అసంతృప్తికి హేతువుని తెలుసుకోవాలని ఆమెకి గట్టిగాఅన్పించడం చేతా, అన్నింటికి మించి చంద్రయ్య ఆమె కారు కిందే పడడమూ ఆమెని ప్రతి రోజూ అతని ఇంటికి వెళ్ళేట్లుగా చేసి నవి — అంత బలంగానూ మిసమిసలాడే ఆరోగ్యకరమైన శరీరంతోనూ వుండే చంద్రయ్య ఆవేళ బాగా నీరసపడి పోయాడు —

'రాత్రి మాత్రలేసుకొన్నా నిద్రపట్ట లేదమ్మా'

'ఇవేళ వస్తుందిలే' అంటూ వేరే

## తొలంగాలూ ...

మాత్రలిచ్చి బైటకు వచ్చారు హరిప్రియా వరప్రసాదూ. చంద్రయ్య వాళ్ళిద్దర్నీ ఎంతో కృతజ్ఞతతో చూశాడు. కాని బైట నిల్చుని వున్న అతని భార్య మాత్రం ఒక్క మాటైనా పల్కలేదు!


అక్కణ్ణించి వరప్రసాద్‌తో సినిమాకి వెళ్ళింది హరిప్రియ. రికార్డుల సంగీతం నెమ్మదిగా మోగుతుండగా హరిప్రియ అన్నది.

'చంద్రయ్య పెళ్ళాం అన్యాయంగా ప్రవర్తిస్తోంది.'

'ఆమెని విడిచేసి మరొకర్ని చేసికొంటే పీడాపోతుంది కదా!' అన్నాడు వరప్రసాద్.

హరిప్రియ మౌనంగా వుండిపోయింది — విడవడం అంత తేలికైన విషయమూ? చంద్రయ్యకి భార్యమీద ప్రేమ వుందేమో? ఆమె ఇతణ్ణి ప్రేమించడం లేదేమో? అలాంటప్పుడు పురుషుని హృదయంలో ఎంతటి అసూయ చోటు చేసికొంటుంది. భర్తని అలా బాధపెట్టి తాను సుఖపడే దేముంది గనుక! —

సినిమా ముగిసింది. కారులోని వెచ్చదనంతో బైటి చలిగాలి యుద్ధంచేసి అడపాదడపా జయిస్తోంది. కారు నెమ్మదిగా వరప్రసాద్ రూమ్ ముందరికి వచ్చింది. కారునాపి అతనికి గుడ్‌బై చెప్పింది హరిప్రియ.




'లోపలికోసారి వచ్చిపో హరీ!' అన్నా డతను.

'ఇంత రాత్రివేళ ఎందుకు? పైగా నిద్రవస్తోంది' అన్నది హరిప్రియ.

'నెస్‌కెఫ్ కలిపి ఇస్తాను పద హరీ!'

అతని బలవంతానికి హరిప్రియ కారు దిగి అతనిగదిలోకి ప్రవేశించింది. అతను లోపలికివెళ్ళి రెండుకప్పుల్లో నెస్‌కెఫ్ కలిపి తెచ్చాడు. ఓ కప్పు ఆమెచేతికిచ్చాడు! ఆమె స్పర్శకి అతనివేళ్లు ఉద్రేకం పుంజు కున్నవి. అతను కాఫీ తాగుతూ ఆమెనే చూస్తున్నాడు. అది గమనించి హరిప్రియా అతని కళ్ళలోకి చూసింది. అతని కళ్ళల్లో భయంకరమైన ఆకలి కన్పించిం దామెకి! ఆ కళ్ళల్లో...

ఆకలి తీర్చుకోవడానికి హత్యనైనా చేయగలవాడి భావం! ... కన్పించిందామెకి. అయినా అతన్ని చూస్తుంటే ఎందుకో ఆమెకి భయం కలుగలేదు. బహుశః ఆమె కళ్ళూ అతనికి అలాగే కన్పించినవేమో!

'హరీ!' అతనికంఠం ఏదో మత్తుతో నిండివుంది. అతని శరీరం ఆమెని సమీ పించి ఆమెని గట్టిగా చుట్టేసింది. 'హరీ!' అతని కంఠంలో చేటుకలిసిన మామిడిపండు రసంవుంది.

అతని పరిష్వంగంలో ఆమెకి ఊపిరి రాడడంలేదు. అతని పెదాలవేడికి ఆమె చెక్కిళ్ళు కాలిపోతున్నవి. అతని చైతన్యం ముందు ఆమె జడపదార్థమయిపోయిందా?

అంతలో ఏదో గుర్తొచ్చి ఆమె తన బలమంతా ఉపయోగించి అతణ్ణి తోసే సింది.

'ఏమిటి హరీ!' వెనక్కి జరిగిన వర ప్రసాద్ అడిగాడు ఆదోలా!

'గుడ్‌బై!' గంభీరంగా అంటూ హరిప్రియ బైటకు వెళ్ళిపోయింది. అతనంతచేసినా ఆమెకి అతనిమీద అణు మాత్రమైనా కోపం రాకపోవటం వాస్తవం! తనని అతనలా ఎందుకు దగ్గరికి తీసి కొన్నాడు! తీసికోగలిగాడు! తన మన స్సులో సమ్మతి లేకపోతే ఏ మొగాడైనా అంతటిధైర్యం ఎలా చూపగలడు? అందుకే అతనివేళ అంత ధైర్యం చూపించాడు! పాపం! తన ఆకస్మిక తిరస్కారానికి అత నెంతబాధ పడ్డాడో!

అంతలో ఆమెకి అమెరికా వెళ్ళిన

భర్త గుర్తుకొచ్చాడు. అతని స్మృతితో హరిప్రియ ఉక్కిరి బిక్కిరై పోయింది. ఇదేమిటి? తానిలా అయిపోతోంది! తన మనస్సు స్వాధీనం తప్పుతోందేం? మనస్థితి తనలో దినదినమూ అడుగంటి పోతోందేం? ఊహూం. తానేం తప్పు చేస్తోంది. ఇవేళ వరప్రసాద్‌ని తిరస్కరించలేదూ తాను! పాపం! రేపటన్ని ఊహాన్నాయి.

మర్నాడు ఆదివారం. హరిప్రియ అతని ఇంటికి వెళ్ళింది. కాని అతని గదికి తాళం వుంది! చంద్రయ్య గుడిసెకి వెళ్ళి అతన్ని చూసి వద్దామని అని బస్తీకి కారు పుల్లించింది హరిప్రియ.

తెల్లని మబ్బుల్లోంచి సూర్యుడు వెలుతురు చిమ్ముతున్నాడు. నీలి ఆకాశం, తెల్లని మబ్బులూ ప్రకృతిని సుందరంగా మారుస్తున్నాయి.

దూరం నించే చంద్రయ్య ఇంటి ముందు జనం మూగి వుండడం గమనించిన హరిప్రియకి గుండె గతుక్కుమన్నది. అనుభవంలేని తన వైద్యం వికటించి అతని గాయం సెప్టిక్ అవ్వ. చంద్రయ్యకేమీ ప్రమాదం వాటిల్ల లేదు కదా!—కారాపి గబగబా హరిప్రియ గుంపుని తొలగించుకొంటూ లోపలికి వెళ్ళింది.

అక్కడి దృశ్యం హరిప్రియని ఒక్క క్షణం కంపింపచేసింది.

చంద్రయ్యకి ముందు ఇరుగుపొరుగు పోలీసులున్నారు! గుడిసెలో మూలన ఒక శవం పడివుంది. ఆ శవం గుండెమీద పెద్ద మడుగు వుంది. ఆ శవం కాళ్ళమీద చంద్రయ్యభార్య పడిపోయి వెక్కి వెక్కి ఏడుస్తోంది. ఆ శవం ఇంతకుముందు హరిప్రియచూసిన మనిషిదే! ఆనాడు ఆమె కాంపౌండ్‌లో అతన్నే చంద్రయ్య కొట్టింది!

హరిప్రియనిచూసి చంద్రయ్య చిరు నవ్వు నవ్వాడు!

అంత ప్రమాదం వాటిల్లినా చంద్రయ్య ముఖంలో ఎన్నడూ రాని నవ్వు రావడంతో హరిప్రియకి జీవితమర్థమయినట్లని పించింది.

చంద్రయ్య ఎవ్వరితోటీ అబద్ధమాడ లేదు. తన భార్యప్రియుణ్ణి తానే హత్య చేసినట్టు ఒప్పుకొన్నాడతను!



కొట్టు అతనికి యావజ్జీవశిక్ష పడింది.

ఆనాడు హరిప్రియ కోర్టుకి వెళ్ళింది. శిక్ష తీసుకెళ్తున్న చంద్రయ్యని కోర్టు వరండాలో కలిసింది హరిప్రియ!

అతనెంతో విచారగ్రస్తుడై వున్నాడు! హరిప్రియ కళ్ళల్లో నీళ్ళు తిరిగినవి!

'చంద్రయ్యా! అప్పులు చేసావే!' అన్నది. తాను బాధగా నవ్వాడు.

'చంద్రయ్యా!'

'ఏమిటమ్మా?'

'బాధ పడ్తున్నావా?'

'ఏం లేదు కాని దాని మనస్సు పొందలేక పోయినందుకు గుండె బాధగా వుందమ్మా! కసింత నాకు చెంపినిప్పుడైనా అది వ్యక్తాన్తంపంలో నా కళ్ళ మీద పడ్తే జైల్లో ఒక్క జీవితం కాదు! ఏది జీవితం అయినా గడిపేస్తాను!'

పోలీసులతో ఖైదుకి పోయాడు చంద్రయ్య. హరిప్రియ బాధగా ఇంటికి మళ్ళింది.

ఆనాడు ఏదో ప్రశ్నకాన్ని వరప్రసాద్‌కిద్దామని అతని గదికి వెళ్ళింది హరిప్రియ.

వరప్రసాద్ పుస్తకంలో పడ్డుకొని వున్నాడు. జుట్టు రేగిపోయింది! రెండు రోజుల్నించి గడ్డం గీసికోలేదు! అతని పచ్చని గడ్డం పెరుగుతుంది!

'నీ పుస్తకం నీకిచ్చేద్దామని వచ్చాను ప్రసాద్!' అతను పరిశీలనగా ఆమె కళ్ళలోకి చూస్తూ ఆ పుస్తకాన్ని తీసికొని మీద పెట్టాడు. హరిప్రియ కూడా మంచం మీదే కూర్చుంది. జ్వరగ్రస్తుడి స్పర్శకి థర్మామీటర్‌లోని పాదరసంలా వరప్రసాద్ ఆమె సాన్నిధ్యంతో ఉద్రిక్తుడై నాడు. అతని కళ్ళల్లోని ఆకలి రెట్టింపయింది. ఒరక్షణం వ్యాపదలో అతను హరిప్రియని కమ్మేశాడు.

'ప్రసాద్! నన్ను వదులు!' కఠినంగా అన్నది హరిప్రియ.

అతను వదల్లేదు. అర్థంలేనిమాటలేవో గొణుగుతూ తన పట్టు ఇంకా బిగించాడు వరప్రసాద్!

'నీకే చెప్తున్నాను ప్రసాద్! నన్ను వదులు!' ఇంకా దృఢంగా — రెట్టింపు కాఠిన్యంతో అన్నది హరిప్రియ ... తాపి

# తరంగాలా ...

లోని ఆ ఉద్రేకం కరిగిపోతున్న సంగతి ప్రసాద్ గమనించలేదు — జడత్వం పొందిన సూర్యకిరణ తీక్ష్ణతకి కరిగి జారిపోయే హిమఖండంలా మారిన అతను ఆమెని వదిలేశాడు!

'దీన్లో తప్పేముంది హరీ!'

'మరి దీన్లో ఏముంది ప్రసాద్!' గంభీరంగా అడిగింది హరిప్రియ.

'సుఖం!' అన్నాడు వరప్రసాద్.

'ఈర్ష్యాద్వేషాలు చుట్టు ముట్టుకొని వున్న సుఖం నా కక్కర్లేదు ప్రసాద్.'

'నామీద నాకెలాంటి ఈర్ష్య లేదు హరీ!'

'మన సుఖాన్ని ద్వేషించేవాళ్ళుండగా నేను సుఖపడలేను ప్రసాద్!'

గబాల్న హరిప్రియ అవతలికి పరుగెత్తి ఇంటికి వెళ్ళిపోయింది.

ఇది జరిగిన మూడోనాళ్ళకే చంద్రయ్య శవం ఎగాటమి హాల్లో ప్రత్యక్షం!

* * *


చంద్రయ్యని గుర్తించిన హరిప్రియ మసిలేని డిసెక్ట్ చేయడానికి బదులు చంద్రయ్య గుండెల్ని చీల్చింది!

'ఇక్కడ అక్కడకాదు డిసెక్షన్' వరప్రసాద్ అన్నాడు.

'తెలుసును.'

'తెలిసే ఎందుకు ఛెస్ట్‌ని చీలుస్తున్నావ్! అక్కడ నువ్విదివరకు చెప్పిన ఈర్ష్యాద్వేషాలెం కన్పించవు మరి!' నవ్వుతూ అన్నాడు.

'అతణ్ని మోసగించిన భార్యమీద అతనికి ఉండే ప్రేమ బహుశః కన్పించ వచ్చునని!'




భావ గర్వితంగా అన్నది హరిప్రియ.

'మెడికల్ స్టూడెంట్‌వి! నీకా సెంటిమెంట్స్ ఉండడం బాగుండలేదు హరీ!' ఆమె మాటల్ని అర్థంచేసికొంటూ అన్నాడతను.

'మీ లాంటి వైద్య విద్యార్థులకి ఈ ఎముకలగూడు శరీర శాస్త్రాన్ని బోధిస్తుంది. కాని నాదే గూటిలో వుండి పోయిన నాలుక సాంఘిక శాస్త్రాన్ని బోధించింది. రజామంతని చెప్పింది. ప్రేమని నేర్పింది' అన్నది హరిప్రియ.

'దానితోపాటుగా నిన్ని అద సన్యాసిని చేసింది కూడా!' అన్నాడు వరప్రసాద్.

ఆ మాటలు హరిప్రియ గుండెలో బాకుల్లా దిగినవి ... కాని తాను చలిస్తున్నట్లు అతనికి తెలియకుండా ఉండలేదు! తనబదులుగా తాను మోసగించలేదు! హృదయంలోని కోర్కెల్ని లెక్కచేయదు; తార్కిక శక్తితో మంచిని చెడుగా, చెడుని మంచిగానూ చిత్రించవచ్చును. కాని అసలైనది ..హృదయ సత్యమంటూ ఒకటి వుంటుంది సాంఘిక నియమాలకన్నా అది 'సత్యమ్మైంది' వరప్రసాద్ అన్నట్లుగా తాను నిజంగానే సన్యాసి అయిపోతోందా?

కాదు! కాకూడదు! జన్మ జన్మలకీ తనకదంటే ఇష్టంలేదు!

మరి ???

అతనన్నట్లుగా తాను సెంటిమెంటల్ వ్యక్తి కావచ్చును భర్తని మోసగిస్తున్నాననే భావంతో సుఖపడలేని స్త్రీ కావచ్చును తాను

అలవాటుగావున్న సంప్రదాయాలు తన నంనరాన బీజప్రాయంగా వుండి తన మనస్సులోని విప్లవశక్తిని అణచివేస్తుండవచ్చును చెరువులోంచి నీరు గట్లు తెంపుకొని బైటకు పారిపోతుంటే కొందరికి అందంగానే వుండవచ్చును. తనకీ ఊహలో అందంగానే కన్పిస్తోంది. కాని నిజంగా అదే జరిగినప్పుడు దానిలోని సౌందర్యాన్ని తాను చూడగలదా? నట్టేది! తాను పిరికిది! ఆమెని చూస్తూ చిరునవ్వుతో వరప్రసాద్ బైటకు వెళ్ళిపోయాడు

'ఓహ్! అతని నవ్వెంత చక్కగా వుంది!' ఆ మర్నాటి నుండి హరిప్రియ మెడిసిన్ చదవడం మానేసింది! ●